TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 279 | శుక్రవారం జూన్ 13 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5




# ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

## - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,జూన్12:
దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తు న్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఎ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యోపన్యాసం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఎ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. -టెక్నాలజీ, ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టు-బడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు- భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్క్‌ల ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ- పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ- ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది,' అని డిప్యూటీ- సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టు-కొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.



2 లో

## విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు మృత్యుంజయుడిగా బయటపడ్డ రమశ్ కుమార్

అహ్మదాబాద్,జూన్ 12:
అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఒకే ఒక్కడు బతికాడు. అతను మృత్యుంజయుడిగా నిలిచాడు. విశ్వాస్ కుమార్ రమేష్ లండన్ వెళుతున్న ప్రయాణికుల్లో బతికి బయటపడ్డాడు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన సంగతి తెలిసిందే. మొత్తం 242 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానం ఒక్కసారిగా కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. భారీ ప్రాణనష్టం సంభవించింది.

## కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు



హైదరాబాద్:
భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ , ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. కేటీఆర్, కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలను అసెంబ్లీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తామన్నారు.



2 లో

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం..

# 133మంది ప్రయాణికులు మృతి

అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలో ఎయిర్ ఇండియా విమానం కూలిపోవడంతో 133 మంది మృతిచెందారు. ప్రమాద సమయంలో విమానంలో 232 మంది ప్రయాణికులు,10 మంది సిబ్బంది ఉన్నారు. గురువారం (జూన్ 12) మధ్యాహ్నం 1.17 గంటలకు ఎయిర్ ఇండియా విమానం లండన్‌కు బయలుదేరినప్పుడు మేఘనినగర్ ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది.విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటిష్ జాతీయులు, 7 మంది పోర్చుగీస్, ఒక కెనడియన్ ఉన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘనినగర్ ప్రాంతానికి సమీపంలో విమానం కూలిపోయింది. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కనిపించింది.




2 లో

## ప్రణీత్ రావుకు సిట్ నోటీసులు..జూన్ 13) విచారణకు రావాలని ఆదేశం

- ఎల్లుండి(జూన్ 14) ప్రభాకర్ రావు విచారణ
- హార్డ్ డిస్కుల ధ్వంసంపై దర్యాప్తు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

హైదరాబాద్:
ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్ రావు హైదరాబాద్ కు రావడంతో దర్యాప్తులో సిట్ వేగం పెంచింది. రేపు విచారణకు రావాలంటూ ప్రణీత్ రావుకు నోటీసులు జారీ చేసింది. ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ ఆధారాలను ధ్వంసం చేసినట్టు అభియోగం ఉంది.




2 లో

## కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

» బిజెపి,రేవంత్ రెడ్డి మాత్రమే ఒక్కటే
» మోడీ ప్రాపకం కోసం రేవంత్ తంటాలు
» ఢిల్లీలో రాహుల్ అపాయింట్‌మెంట్ కోసం పడిగాపులు
» మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జూన్ 12 :
గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గురి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ప్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ




హైదరాబాద్:
తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్, ఢిల్లీ తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఎండీగా జె.శంకరయ్య, ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్‌గా శివకుమార్ నాయుడు, రిజిస్ట్రేషన్స్ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఆర్.హనుమంతు, నిజామాబాద్ కలెక్టర్‌గా వినయ్ కృష్ణారెడ్డి, హైదరాబాద్ కలెక్టర్‌గా హరిచందన దాసరి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్‌కుమార్, ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను నియమించింది.తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా వల్లూరి క్రాంతి, హ్యూమన్ రైట్స్ కమిషనర్ సెక్రటరీగా నిర్మల క్రాంతి వెస్లీ, ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా నిఖిల్ చక్రవర్తి, సమాచారశాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్, సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మి, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ. నవీన్ నికోలస్, హన్మకొండ కలెక్టర్‌గా స్నేహశబరీష్, స్త్రీ,శిశు సంక్షేమ డైరెక్టర్‌గా శ్రీజన, ఆరోగ్యశ్రీ సీఈవోగా ఉదయ్ కుమార్, ఐఅండ్‌పీఆర్ స్పెషల్ కమిషనర్‌గా చెక్క ప్రియాంక బదిలీ అయ్యారు.

## నివేదిక ఎప్పుడు? 115 మందిని విచారించిన కాళేశ్వరం కమిషన్



మిగతాది 2లో

» విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, కాగ్ రిపోర్టుల పరిశీలన
» ఇంజినీర్లు, నిర్మాణ సంస్థలు, ప్రభుత్వ పెద్దలను ప్రశ్నించిన ఘోష్
» ప్రభుత్వానికి ఏం రిపోర్ట్ ఇవ్వబోతున్నారు..?
» ఎవరిని దోషులుగా తేల్చబోతున్నారు..? ఆధారలేంటి..?
» ఆసక్తికరంగా మారిన కాళేశ్వరం రిపోర్ట్

హైదరాబాద్:
కాళేశ్వరంలో కీలకమైన కేసీఆర్ విచారణ పూర్తయింది. ఇప్పటి వరకు 115 మందిని విచారించిన కమిషన్ ఏం తేల్చబోతోందనేది ఆసక్తికరంగా మారింది. 15 నెలల క్రితం సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కమిషన్ గడువును ప్రభుత్వం ఆరు సార్లు పొడిగించింది.

# సంపాదకీయం

## మస్క్ 'కాల్పుల విరమణ'!




అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచార సభల్లో డోనాల్డ్ ట్రంప్ వెనుకనో, పక్కనో అంతెత్తు గెంతుతూ... ఆయన అధ్యక్షుడయ్యాక తరచుగా వైట్ హౌస్‌కు సంతాన సమేతంగా వస్తూ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ఎలాన్ మస్క్ నాలుగు రోజులపాటు ట్రంప్‌తో బహిరంగ యుద్ధానికి దిగి, ఇంతలోనే బుధవారం నాడు దానికి శుభం కార్డు వేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. తరచు ఒకటిగానే కనబడే రాజ్యశక్తి, ధనశక్తి నిజంగా కొట్లాటకు దిగితే చివరాఖరికి రాజ్యశక్తిదే పైచేయి అవుతుందని ఈ స్వల్పకాల ఉపాఖ్యానం నిరూపించింది. అధికారంలోకొచ్చినప్పటి నుంచీ ట్రంప్‌కు దాదాపు ప్రతిపక్షం లేదు. ఆయన పాలనపై ఓ కన్నేసి ఉంచాల్సిన అమెరికన్ కాంగ్రెస్ నిరాసక్తంగా ఉంది.వలస విధానం అంశంలో కోర్టులు కాదంటున్నా పంతం నెగ్గించుకుంటున్నారు. ఒకటి రెండు మినహా మిగిలిన విశ్వవిద్యాలయాలు ఆయనకు తలొంచాయి. మీడియా సరేసరి. పర్యవసానంగా ఆయన తలచుకున్నదే ధర్మం, ఆయన అమలుచేసేదే న్యాయం! మన పురాణాల్లో వైరభక్తి అనేది ఒకటుంది. శాపవశాత్తూ శ్రీమహావిష్ణువుకు దూరం కావాల్సివచ్చిన ద్వారపాలకులు జయవిజ యులు... సత్వర శాపవిమోచనకు ఆయనతో మూడు జన్మల్లో వైరానికి దిగి, ఆయన చేతుల్లోనే హతమారి తిరిగి చేరువవుతారు. ట్రంప్%–%మస్క్ వైరం నిండా నెల్లాళ్లయినా కొనసాగలేదు.ట్రంప్%–%మస్క్‌ల బంధం ఏడాది క్రితం వరకూ ఎవరూ ఊహించలేదు. మస్క్ తన దారిన తాను 'ఇన్నొవేషన్ గురు' అనిపించుకుంటూ ప్రయోగాలు చేశారు. భవిష్యత్తంతా ఎలక్ట్రిక్ కార్లదే అని నమ్మి ఖరీదైన టెస్లా కారును ఆవిష్కరించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన ట్విటర్‌ను కొన్నాడు. ఈ భూమికి భవిష్యత్తు లేదని, అంగారకుడిపై ఆవాసాలు నిర్మించుకోవటమే ప్రత్యా మ్నాయమని అందరి చెవుల్లో హోరెత్తుతూ నిజమేనని భ్రమింపజేస్తున్నాడు. ఈలోగా హైపర్‌లూప్ రైళ్ల ఆలోచనను ఇంతలో డెమాక్రటిక్ పార్టీ పెద్దలతో, ముఖ్యంగా మొన్న అధ్యక్ష ఎన్ని కల్లో ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కమలా హ్యారిస్‌తో తేడా వచ్చింది. తాను భారీగా విరాళాలి చ్చినా తన కొత్త సాంకేతికతలను నిర్లక్ష్యం చేశారని అలిగాడు. అంతే... ఉదారవాదానికి స్వస్తిపలికి నిరుడు మితవాది ట్రంప్‌కు చేరువయ్యాడు. ఆయన ప్రచార సభలకైన వ్యయంలో అత్యధిక వాటా మస్క్‌దే. దాదాపు 30 కోట్ల డాలర్ల విరాళం ఇవ్వటమే కాదు... వచ్చే ఏడాది నవంబర్‌లో 435 స్థానా లుండే ప్రతినిధుల సభకు జరగబోయే ఎన్నికలకు 10 కోట్ల డాలర్లు ఇవ్వటానికి వాగ్దానం చట్రంప్%–%మస్క్‌ల మైత్రి ఉభయతారకమైనది. ట్రంప్‌కు సొంతంగా ఉన్న సామాజిక మాధ్యమం ట్రూత్, మస్క్ నేతృత్వంలోని ఎక్స్ ఒక్కటై అమెరికా ప్రజానీకాన్ని తమ దారికి మళ్లించుకోవటంలో కృతకృత్యులయ్యారు. డెమాక్రటిక్ పార్టీ ప్రచార లోపాలు కూడా తోడవటంతో అవలీలగా ట్రంప్ విజయం సాధించారు. అధికారంలోకొచ్చాక ప్రభుత్వోద్యోగులను సాగనంపే డోజ్‌లో కీలకపాత్ర పోషించాలని మస్క్ ఉబలాటపడినా అది కాస్తా వివేక్ రామస్వామికి పోయింది. 'ఉరితీతలు కాదు... ఊచకోతలే' అంటూ భారీయెత్తున సిబ్బందిని కత్తిరిస్తానని చెప్పిన మస్క్‌కు అది నిరాశ కలిగించినా, త్వరలోనే వివేక్ నిష్క్రమించేలా చేయగలిగారు. తనకు సన్నిహితుడైన జేర్డ్ ఐజాక్ మాన్‌కు అంతరిక్ష సంస్థ నాసా బాధ్యతలు అప్పగించాలన్నది మస్క్ ఆకాంక్ష. అదే జరిగితే సొంత సంస్థ స్పేస్ ఎక్స్‌కు నాసాను తాకట్టుపెడతాడన్న భయం ట్రంప్‌కు లోలోన ఉంది. ఈ సంగతి అర్థమైన నాటినుంచీ మస్క్ రగిలిపోయారు. పర్యవసానంగా ట్రంప్ అత్యద్భుతమని ప్రకటించిన పన్ను కోతల బిల్లును ఆయన తప్పుబట్టారు. ఒకపక్క తాను ప్రభుత్వ సిబ్బందిని సాగనంపి ఖజానా కళకళల్లాడేలా చేస్తుంటే, ప్రభుత్వ రుణభారాన్ని మరో 3 లక్షల కోట్ల డాలర్లకు పెంచే పన్నుల తగ్గింపేమిటన్నది మస్క్ ప్రశ్న. తన కాంట్రాక్టు ముగిశాక మొదటగా ఆయన దీన్నే ఎత్తు కున్నారు. తనతో ఇన్నాళ్లూ కలిసిమెలిసి తిరిగి, మొదటినుంచీ ఈ బిల్లుపై అవగాహన ఉన్న మస్క్ ఇలా విమర్శించే సరికి ట్రంప్ ఆగ్రహం పట్టలేకపోయారు.ఆ తర్వాత జరిగిందంతా బహిరంగ యుద్ధం! వచ్చేసారి ఎన్నికల్లో డెమాక్రాట్లకు ఆర్థిక సాయం అందిస్తానన్న బెదిరింపు మొదలుకొని బాలలపై లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎపిస్టిన్‌తో ట్రంప్‌కు గల సంబంధాలు బయటపెడతాననేవరకూ మస్క్ మాటలు జారారు. ప్రతిగా స్పేస్ ఎక్స్ కాంట్రాక్టులు రద్దుచేస్తానని, ఇవ్వబోయే కాంట్రాక్టులు జెఫ్ బెజోస్ నేతృత్వంలోని బ్లూ ఆరిజన్‌కూ, బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్ ఉమ్మడి భాగస్వామ్య సంస్థ యునైటెడ్ లాంచ్ అలయెన్స్‌కూ కట్టబెడతానని ట్రంప్ బెదిరించారు. డెమాక్రాట్లకు విరాళమిస్తే పర్యవసానాలెలా ఉంటాయో చూపిస్తానని హెచ్చరించారు. తీరిగ్గా లెక్కలేసుకున్నాక ఈ కయ్యం వల్ల కలిసొచ్చేదేమీ లేదని మస్క్ గ్రహించినట్టున్నారు. 'కాల్పుల విరమణ' ప్రకటించటంతోపాటు 'సారీ' చెప్పారు. ఏడాది నుంచి అవిభక్త కవలల్లా ఎక్కడికెళ్లినా జంటగా పోతూ, మస్క్‌ను 'సహ అధ్యక్షుడు' అని అందరూ వేళాకోళం చేసేలా వ్యవహరించిన వీరిద్దరూ మునుపటి మాదిరే మళ్లీ సన్నిహితులవుతారా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. హృదయం అద్దం లాంటిది, పగిలితే అతకదంటారు. కనుక చెలిమి చిగురించినా మునుపటి స్థాయిలో ఉండకపోవచ్చు. కానీ ఈ ఉపాఖ్యానంలో ప్రపంచ ప్రజానీకం నేర్చుకోవాల్సిన గుణపాఠం ఒకటుంది. వ్యక్తులైనా, పార్టీలైనా పరస్పరం లాభదాయకం, పంపకాలు బాగుంటాయనుకుంటే కూటములు కడతారు తప్ప, తమను ఉద్ధరించటం కోసం కాదని వారు గ్రహించాలి.

# కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

మొదటి పేజీ తరువాయి

స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ–చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజమాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు.స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్‌మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటు–న్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టు–న్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్దానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆందప్రదేశ్‌లో ఉన్న టీ–డీపీ ఎంపీలు వేల కోట్లు– నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆందప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ఎ÷–లాంట్‌కు వేల కోట్లు–, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఅరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

### అహ్మదాబాద్ విమాన ప్రమాదం..

## 133మంది ప్రయాణికులు మృతి

మొదటి పేజీ తరువాయి

అగ్ని మాపక దళాలు ప్రమాద స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ,పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడారు. ఇద్దరు మంత్రులను అహ్మదాబాద్ వెళ్లి బాధితులకు సాధ్యమైనంత సహాయం అందించాలని ప్రధాని కోరారు. ఈ ప్రమాదం తర్వాత అమిత్ షా గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌తో కూడా మాట్లాడి ప్రమాదంపై ఆరా తీశారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఎయిర్ ఇండియా విమానం బోయింగ్ 787. దాని విమాన నంబర్ AI–171 అహ్మదాబాద్ నుండి గాట్విక్‌కు వెళ్లింది.ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులున్నారు. వీరిలో 2 పైలట్లు, క్యాబిన్ సిబ్బంది10 మంది, ప్రయాణికులు 230 మంది ఉన్నారు. కెప్టెన్ సుమిత్ సభర్వాల్ LTC కి 8,200 గంటల అనుభవం ఉండగా ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్‌కు 1,100 గంటల అనుభవం ఉంది.ప్రమాదం గురించి, మృతులు, ఇతర వివరాలకు 011–24610843 , 9650391859 నంబర్‌లను జారీ చేసింది DGCA.అహ్మదాబాద్ విమాన ప్రమాదం..37 సంవత్సరాల క్రితం జరిగిన విమాన ప్రమాద జ్ఞాపకాలను గుర్తు చేసింది. ఈ ప్రమాదంలో మొత్తం 137 మంది మరణించారు. ఈ ప్రమాదంలో బోయింగ్ 737–200 విమానం వాతావరణ అనుకూలించకపోవడంతో కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానం నోబుల్ నగర్‌లోని ఒక పొలంలో పడిపోయింది. ఈ ప్రమాదం భారత చరిత్రలో అత్యంత ఘోరమైన విమాన ప్రమాదం.

## నివేదిక ఎప్పుడు? 115 మందిని విచారించిన కాళేశ్వరం కమిషన్

మొదటి పేజీ తరువాయి

ఏప్రిల్ నెలాఖరు నాటికి 400 పేజీలతో కమిషన్ నివేదికను సిద్ధం చేసింది. కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్ ను విచారణకు పిలవక పోవచ్చనే లీకులు వచ్చాయి. ఏప్రిల్ 30వ తేదీతోనే గడువు ముగుస్తుందని అంతా భావించారు. అనూహ్యంగా ప్రభుత్వం కమిషన్ గడువు పెంచింది. ఇదే క్రమంలో కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్ కు నోటీసులు జారీ అయ్యాయి.ఈ నెల 6న ఈటల రాజేందర్ ను, 9న మాజీ మంత్రి హరీశ్ రావును, 11న మాజీ సీఎం కేసీఆర్ ను కమిషన్ విచారించింది. ఈ ముగ్గురూ కూడా దాదాపు ఒకే సమాధానం చెప్పారు. నిన్న కేసీఆర్ విచారణ ఇన్ కెమెరాలో జరగగా ఆయనను అడిగిన ప్రశ్నలు, జవాబులు బయటికి వచ్చాయి. అంతా అధికారులు, ఇంజినీర్ల సూచనల మేరకే చేసినట్టు ముగ్గురు చెప్పుకొచ్చారు. అంతకు ముందు పీసీ ఘోష్ కమిషన్ ఈఎన్సీలు, చీఫ్ ఇంజినీర్లు, రిటైర్డ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను విచారించింది. వారి నుంచి సమాధానాలు రాబట్టింది. వారితోపాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులతోనూ మాట్లాడింది. వారి నుంచి సమాధానాలు రాబట్టడంతోపాటు ప్రతి దీ అఫిడవిట్ రూపంలో తీసుకుంది.

### మూడు నివేదికల అధ్యయనం

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన అవినీతిపై విచారణ జరుపుతున్న పీసీ ఘోష్?కమిషన్ మూడు నివేదికలను పరిశీలించింది. కాళేశ్వరం అక్రమాలపై తేల్చేందుకు ఏర్పాటు చేసిన విజిలెన్స్ కమిటీ విచారణ నివేదికను తెప్పించుకుంది. అదే సమయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ను కూడా తెప్పించుకొని పరిశీలించింది.ఆర్థిక పరమైన అంశాల కోసం కాగ్ నివేదికను కూడా చూసింది. ఈ మూడు నివేదికలను బేరీజు వేసుకోవడంతోపాటు, 115 మంది చెప్పిన సమాధానాలు, ఇచ్చిన అఫిడవిట్ల ఆధారంగా తుది నివేదికను సిద్ధం చేసి ఎవరు దోషి అన్నది తేల్చాల్సి ఉంటుంది. కేసీఆర్ మెదడు కరిగించి రూపొందించినట్టు చెబుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు పాపం ఎవరికి చుట్టుకుంటుందనే ఆసక్తి సర్వత్రా నెలకొంది.

### సీఎం వద్ద ఉన్న ఆధారాలేంటి?

కాళేశ్వరం అక్రమాలను రెండు మూడు రోజుల్లో బట్టబయలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి నిన్న ఢిల్లీలో మీడియాతో చేసిన చిట్ చాట్ లో చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రజెంటేషన్ ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమవడం ఆసక్తికరంగా మారింది. సీఎం మాట్లాడిన తర్వాత తాను కూడా మాట్లాడతానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏ వివరాలు బయటపెట్టబోతున్నారనే ఆసక్తి నెలకొంది

## ప్రణీత్ రావుకు సిట్ నోటీసులు..జూన్ 13) విచారణకు రావాలని ఆదేశం

మొదటి పేజీ తరువాయి

రెండు రోజుల పాటు ప్రభాకర్ రావును ప్రశ్నించిన సిట్.. ఆయన చెప్పిన సమాధానాల ఆధారంగా రేపు మరోమారు ప్రణీత్ రావును ప్రశ్నించనుంది.

ఎవరి ఆదేశాల మేరకు హార్డ్ డిస్కులు ధ్వంసం చేశారన్నది తేల్చేందుకే నోటీసులు జారీ చేసినట్టు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే విచారణ ఎదుర్కొన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు తనకేం సంబంధం లేదంటూ సిట్ కు తెలిపిన విషయం విదితమే.. ప్రణీత్ రావును చెప్పిన సమాధానాల ఆధారంగా ఎల్లుండి మరో మారు ప్రభాకర్ రావును విచారించేందుకు సిట్ రెడీ అవుతోంది.

## విమాన ప్రమాద ఘటనలో ఒకేఒక్కడు మృత్యుంజయుడిగా బయటపడ్డ రమశ్ కుమార్

మొదటి పేజీ తరువాయి

ఈ విమానంలో ప్రయాణిస్తున్న అందరూ ప్రాణాలు కోల్పోయారని వార్తలు వచ్చాయి. అయితే ఒక్క వ్యక్తి అంత పెద్ద దుర్ఘటన నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. అంత పెద్ద ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఆ వ్యక్తి పేరు విశ్వాస్ కుమార్ రమేష్. భారత సంతతికి చెందిన ఇతడికి బ్రిటన్ పౌరసత్వం ఉంది. భారత్‌లో ఉంటున్న తన కుటుంబ సభ్యులను కలిసేందుకు అతడు ఇటీవల ఇక్కడి వచ్చాడు. తిరిగి లండన్ వెళ్లేందుకు ఎయిరిండియా విమానం ఎక్కాడు. అతడు తన సోదరుడితో కలిసి ప్రయాణిస్తున్నాడు. ఆ సోదరుడి ఆచూకీ మాత్రం ఇప్పటివరకు లభ్యం కాలేదు. విశ్వాస్ ఎయిరిండియా విమానంలో సీట్ నెంబర్ 11ఆలో కూర్చుని ప్రయాణిస్తున్నాడు.హాస్పిటల్‌లో చికిత్స అనంతరం స్పృహలోకి వచ్చిన విశ్వాస్ ప్రమాదం తర్వాత తన పరిస్థితిని వివరించాడు. నాకు స్పృహ వచ్చే సరికి నా చుట్టూ మృతదేహాలున్నాయి. నాకు చాలా భయం వేసింది. నేను పైకి లేచి పరిగెత్తాను. ఎక్కడ చూసినా విమానం శిథిలాలే కనబడ్డాయి. నన్ను ఎవరో పైకి పట్టుకుని అంబులెన్స్ ఎక్కించి హాస్పిటల్‌కు తీసుకొచ్చారని తేరుకున్న తరవాత వివరించాడు.

## రహదారి భద్రతలను పాటించాలి పాఠశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన సమావేశం

పాఠశాలల బస్సు డ్రైవర్లు బస్సు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని కోదాడ మోటార్ వాహన తనిఖీ అధికారి షేక్ జిలాని అన్నారు. గురువారం కోదాడలో పాఠశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన సమావేశం ఏర్పాటు– చేసి మాట్లాడారు. విద్యార్థులతో వెళ్లే వాహనాల్లో సహాయకులను ఏర్పాటు– చేసుకోవాలన్నారు. కోదాడ పరిధిలో 220కి పైగా స్కూల్స్, కాలేజీల బస్సులు ఉన్నాయని, అందులో ఇప్పటి వరకు 95 శాతం వాహన సామర్థ్య పరీక్షలు చేయించినట్లు– తెలిపారు. మిగిలిన బస్సులు కూడా త్వరగా వాహన సామర్థ్య పరీక్షలు చేయించాలన్నారు.స్కూల్ యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించే టప్పుడు, దించేటప్పుడు నిర్దేశిరచిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్‌ఫోన్లు ఉపయోగించినట్లు– తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటు–లో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

## జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు

తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జి మంత్రులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్‌లోకి కొత్తగా తీసుకున్న మంత్రులకు సైతం బాధ్యతలు అప్పగించింది. పాత మంత్రులకు కేటాయించిన జిల్లాలను మార్చింది. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి బాధ్యతలు అప్పగించింది. నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లాకు వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు బాధ్యతలు అప్పగించింది. నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్‌కు దామోదర్ రాజనర్సింహా, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రధాన సమస్య యావర్ రోడ్డు

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల (మన వెలుగు ) జూన్ 12 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జగిత్యాల జిల్లా కేంద్రం కావడంతో ట్రాఫిక్ రద్దీ పెరిగిందని.2008-2009 లో యావర్ రోడ్డు విస్తరణకు ప్రయత్నం చేయడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు కోసం బై పాస్ రోడ్డు వేసి, గొల్లపల్లి, ధర్మపు రి రోడ్డుతో లింక్ చేశామని,60 ఫీట్ల రోడ్డు ను 100 ఫీట్ల కు విస్తరించాలని విన్నవించామని.టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ప్రతిపాదించారని,2018 లో యావ ర రోడ్డు విస్తరన చేపడితే. కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్త దో అని అప్పటి మున్సిపాల శాఖ మంత్రి కేటీఆర్ ప్రతిపాదనలు తొక్కి పెట్టారని,బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు విస్తరించారని,విస్తరణలో నిర్మాణాలు కోల్పోయిన వారికి పరిహారం చెల్లిస్తే అప్పుడే అమలు అయ్యేదని, ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా టీ డీ అర్ తెరపైకి తీసుకు వచ్చి ఐదేళ్లు గడిపారని.ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆశించిన ఫలితం రాకపోయినా నాకున్న అనుభవం, జగిత్యాల అభివృద్ధి కోసం యావర్ రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయే వారికి



నిధులు జూన్ 29, 2024న ముఖ్య మంత్రికి లేఖ రాశానని. ముఖ్యమంత్రి స్పందించి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించడంతో అన్నపూర్ణ చౌరస్తా నుండి నూతన బస్టాండ్ వరకు 100 కోట్లు అవసరం అవుతాయని అధికారులు డిసెంబర్ 2024లో కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపాలిటీ ద్వారా నివేదిక సమర్పించారని.కాంగ్రెస్ ప్రభుత్వం జగిత్యా ల చుట్టూ విస్తరించిన ప్రాంతల కోసం రూ 20 కోట్లు, పట్టణ పరిధిలో రూ 50 కోట్లు స్పెషల్ గ్రాంట్ గా మంజూరు చేసిందని.ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు యావర్ రోడ్డు విస్తరణ ప్రధానంగా సమస్యగా భావిస్తున్న తరుణంలో ప్రణాళిక బద్దంగా, యావర్ రోడ్డు విస్తరణ కోసం రూ 50 కోట్లు వెచ్చించాలని,యావర్ రోడ్డు విస్తరణ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత, యావర్ రోడ్డు జాతీయ రహదారి కావడంతో రోడ్డు నిర్మాణానికి కూడా ఎంపీ సహకారం తీసుకుని నిధులు మంజూరు చేసుకునే అవకాశం ఉందని.రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల మున్సిపాలిటీకి ప్రత్యేకంగా కేటాయించిన 50 కోట్లు రోడ్డు విస్తరణలో నిర్మాణాలు కోల్పోయే వారికి పరిహారం చెల్లింపులు చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరారు. కలెక్టర్ చొరవ చూపాలని అన్నారు.డబుల్ బెడ్రూ మ్ లబ్దిదారులు 3500 కుటుంబాలను గుర్తించి, వివిధ వార్డుల్లో నీ ఓటర్ల తో నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ నీ రెండు వార్డులుగా విభజన చేయాలి.నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని నూతనంగా రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలని లిఖిత పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ తరపున మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఎలక్షన్ కమిషనర్ కు లేఖ రాశాను.నూకపల్లి లో రెండు వార్డులు ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.ఈ సమావేశంలో బండ శంకర్, కొత్త మోహన్, కళ్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, చందా రాధ కిషన్, జితేందర్, మున్నా, మొగిలి, రఘువీర్,గుండా మధు,గిరిధర్, సాయి, జగదీశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

## రైతులకు గుర్తింపు కార్డులు



**కొడంగల్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 12 :** కొడంగల్ నియోజకవర్గంలో దౌలతాబాద్ మండల కేంద్రంలో ఏఈఓ రైతు గుర్తింపు కార్డులు నమోదు చేస్తున్నరు . ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్డు వల్ల కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే అభివృద్ధి పథకాలకు అవసరం అవుతుంది అని తెలిపారు . కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆధార్ కార్డ్ తరహాలో కొత్త గుర్తింపు కార్డులను జారీ చేయనుంది. ఈ మేరకు ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాజెక్టును ప్రారంభించింది. రైతుల యొక్క విశిష్ట గుర్తింపు కార్డులో ఆధార్ నంబర్‌తో లింకైన పట్టాదారు పాసు పుస్తకంలోని భూమి వివరాలను నమోదు చేస్తారు, వీటి ఆధారంగా ఒక ప్రత్యేకమైన నంబర్ కేటాయిస్తాయి. రైతులు ఏవో ఆఫీస్ దగ్గరకు వచ్చి నమోదు చేసుకోవాలన్నారు

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని సన్మానించిన ఆటో యూనియన్ సభ్యులు



**బోత్ (మన వెలుగు) జూన్ 12 :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చొడ మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద వర్షపు నీరు నిల్వ ఉండటం వలన ప్రజలు మరియు ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బస్టాండ్ ఆవరణలో నిల్వ ఉన్న నీటి వద్ద మోరం వేయించి తమ సమస్యలను పరిష్కరించాలని గురువారం నెరడిగొండ మండల కేంద్రంలో గల బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సానుకూలంగా స్పందించారు. వీరి వెంట బీఆర్ఎస్ నాయకులు సాబీర్ ఉన్నారు.

## దేవాదాయ భూముల జోలికోస్తే కఠిన చర్యలు

**- రాష్ట్ర మంత్రి కొండ సురేఖ**

**బోడుప్పల్ లో కబ్జాకు గురైన దేవాదాయ భూముల పరిశీలన**



**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) జూన్ 12 :** రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన ఇంచు భూమిని కూడా కబ్జా కాకుండా చూస్తామని దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో దేవాదాయశాఖ భూమి అన్యక్రాంతం అవుతున్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.35 ఎకరాలు,33/9 లో 13 ఎకరాలు,33/10 లో 6.23 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్వీ చారిటబుల్ ట్రస్ట్ కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్ ఇతరులు రామయ్య చౌదరి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారు. అనంతరం సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందేవరైన సరే వదిలే ప్రసక్తే లేదని కబ్జా అయిన భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పేడుతామని హెచ్చరించారు. మంత్రి వెంట పర్యటించిన వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కీసర అర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహసీల్దారు హసీనా, దేవాదాయ శాఖ సర్వేయర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బడి బయటి పిల్లలే లక్ష్యంగా బడిబాట కార్యక్రమం



**కొడంగల్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 12 :** కొడంగల్ నియోజకవర్గంలో దౌలతాబాద్ మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (బాలికలు) లో మన ఊరు మన బడి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.
తెలుగు మరియు ఇంగ్లీషు భాషల్లో బోధన చేస్తున్నరు
రెండు జతల బట్టలు
ఉదయం అల్పాహారం మధ్యానం సన్నబియ్యం భోజనం ఉంది అన్నారు
ఆర్థికంగా వెనకబడిన ఎ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని అన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ ను సన్మానించిన బిసిటియు

**- బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 12** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియామకమైన రాంభూపాల్ ను బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శాలువా పూల బొకే తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలు గా బిసిల అభివృద్ధి కై అహర్నిశలు పోరాడుతున్న రాంభూపాల్ కు సముచిత ప్రాధాన్యం కల్పించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, సలహాదారులు రమణ స్వామి, విజయ్ కుమార్, నాయకులు దాసు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

- ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- గడిచిన ఐదు నెలల్లో మద్యం సేవిస్తూ వాహనం నడుపుతూ పట్టుబడ్డ 3200 మంది
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల ప్రతినిధి(మన వెలుగు) జూన్ 12 :** గడిచిన ఐదు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 3200 మంది వ్యక్తులకు పట్టుకోవడం జరిగిందని వీరికి కోర్టు ద్వారా జరిమానలు విధించడం జరిగిందని ఇందులో 7 గురు( 5 రోజులు ఇద్దరికి, 4 రోజులు నలుగురికి , 2 రోజులు ఒక్కరికీ ) వ్యక్తులకు జైలు శిక్షలు కోర్టు ద్వారా విదించడం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. ఒక వేల మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే సెక్షన్ 304-II కేసు లు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## కక్షలు మరిచి.. కలిసిమెలిసి ఉండండి...!!

**- సీ ఐ అశోక్ రెడ్డి**




**పినపాక (మన వెలుగు) జూన్ 12 :** అశ్వాపురం : రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించే లక్ష్యంతో అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు జూన్ నెల 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్
జెఎఫ్సిఎం కోర్టు మణుగూరు నందు కక్షలు మరచి కలిసి మెలిసి ఉండేందుకు మీ.. మీ.. కేసులను రాజీ పడటానికి మంచి అవకాశం అని రాజీనే రాజమార్గమని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని గురువారం అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మణుగూరు కోర్టు పరిధిలోని కక్షిదారులు రాజీ మార్గం ద్వారా క్రిమినల్,సివిల్,ప్రమాద కేసులను పరిష్కరించుకోవాలని సిఐ సూచించారు.

## ప్రతి విద్యార్థికి నోటుబుక్కులు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది

ఆరిఫ్ పటేల్ , మహమ్మద్ మౌలానా
రాష్ట్రంలో పాఠశాలలు పున ప్రారంభం అయినాయి పరిగి మండలం మల్లెమోని గూడ గ్రామ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ ,యూనిఫార్మ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆరిఫ్ పటేల్, మహమ్మద్ మౌలానా మాట్లాడుతూ.... ఇంతవరకు ప్రభుత్వ పాఠశాలలో మొదటి తరగతి నుండి మొదలుకొని ఇంటర్మీడియట్ వరకు మొట్టమొదటిగా నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనిదే అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా సూచించారు. బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతి ఇంటికి వెళ్లి మోటివేషన్ చేసి చిన్న పిల్లలను స్కూల్లో చేర్పించే విధంగా చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు మైబెల్లి ,ఖలీల్, అజ్మీర్ రియాజ్ , ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం అందజేత**




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 12 :** నిజామాబాద్ నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ, సిఐటియు, ఏఐటియుసి సంఘాల బాధ్యులు మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు, టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల పారిశుద్ధ్య కార్యక్రమం పేరుతో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులతో ఆదివారం, పండగ సెలవులు కూడా ఇవ్వకుండా పనిచేయిస్తున్నారన్నారు. ఒకవైపు వర్షాలు కురుస్తుండడం, తగిన పనిముట్లు, భద్రతా పరికరాలు లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. సెలవులు లేకుండా విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనారోగ్యానికి గురవుతు న్నారన్నారు. కార్మికులకు పనిముట్లు, రైన్ కోట్లు గ్లౌజులు, బూట్లు ఇవ్వలేదన్నారు. పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా అన్ని రకాల పనిముట్లు, భద్రత పరికరాలు అందివ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలన్నారు. డిమాండుకు సరిపడా కార్మికుల సంఖ్య లేకపోవడంతో కార్మికులపై అధిక పనివారం పడుతుందన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.
స్పందించిన కమిషనర్ ఆదివారం, పండగ సెలవులు అమలు చేస్తామని, ఐడి కార్డులు, పనిముట్లు కార్మికులందరికీ త్వరలోనే అందజేస్తామని, మిగతా సమస్యలు కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరసింగరావు నాయకులు ఫిరోజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఇక బడులు షురూ

**బోథ్ (మన వెలుగు) జూన్ 12 :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ప్రవేటు బడులకు దీటుగా ప్రభుత్వ టీచర్ల ప్రచారం విద్యార్థుల సంఖ్య పెంచేందుకు టీచర్ల ప్రయత్నం.పాఠశాలకు చేరుకున్న బుక్స్ యూనిఫామ్స్ ఇక బడి గంట కు వేల అయింది. పాఠశాలలు గురువారం నుండి ప్రారంభం అయ్యాయి.అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం ప్రధాన ఉపాధ్యాయులు ఆడే అంబరావు.బడి బాటకు ముస్తాబాయినా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల.



## ఇచ్చోడలో విద్యా సంవత్సర ప్రారంభ వేడుకలు

**బోథ్ (మన వెలుగు) జూన్ 12 :** ఇచ్చోడ మండల కేంద్రములోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల సుభాష్ నగర్ లో 2025-26 విద్యా సంవత్సర ప్రారంభ దినోత్సవాన్ని ఘనంగా గురువారం నిర్వహించారు. విద్యార్థులకు ఆచార్యులు కుంకుమ బొట్టు పెట్టి పాఠశాల లోకి ఆహ్వానించారు. అనంతరం గాయత్రి హోమం నిర్వహించారు.అనంతరం డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి శ్రీ సామంపెల్లి సుదర్శన్ ,పూర్వ ప్రదానాచార్యులు కే.నారాయణ రెడ్డి,బజార్ హత్నూర్ పాఠశాల కార్యదర్శి రాజన్న ,స్థానిక పాఠశాల ప్రధానాచార్యులు మరాఠీ సంతోష్ కుమార్, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాక్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం..

- నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న రాక్ డాన్స చిన్నారులు
- ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీదేవి డ్రామా కంపెనీ కొరియోగ్రాఫర్ అశోక్ మాస్టర్, వి ఎస్ డాన్స్ స్టూడియో శివ మాస్టర్, తదితరులు.
- కామెడీ స్కిట్లతో అలరించిన జబర్దస్త్ నటుడు షేర్ ఖాన్, డ్రామా జూనియర్స్ కంటెస్టెంట్స్ అన్విక, ప్రణీత్, సుహానా లు
- ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసిన నిర్వాహకులు అన్వర్ మాస్టర్.




అడుగుల్లో ఆనందం... అభినయంలో ఆరోగ్యం చిన్నారులు డాన్స్ చేయడం అనేది కేవలం ఒక వినోదం మాత్రమే కాదు, అది వారి శారీరక, మానసిక, సామాజిక వికాసానికి తోడ్పడే ఒక అద్భుతమైన మార్గం. ప్రతి కదలికలో ఆనందాన్ని ప్రతి అడుగులో ఉత్సాహాన్ని నింపుకుంటూ చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎందరినో ఆకట్టుకున్నాయి. రాక్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో రాక్ డాన్స్ మాస్టర్ అన్వర్ ఖాన్ ఆధ్వర్యంలో మెలకువలు నేర్చుకున్న చిన్నారులతో శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం షాద్ నగర్ పట్టణంలోని సరస్వతి శిశు మంది పక్కన ఉన్న యోగ కేంద్రంలో రాక్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు డాన్స్ మాస్టర్ అన్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈటీవీలో ప్రసారమయ్యే శ్రీదేవి డ్రామా కంపెనీ కార్యక్రమం కొరియోగ్రాఫర్ అశోక్ మాస్టర్, వి ఎస్ డాన్స్ స్టూడియో శివం మాస్టర్, ఇమ్రాన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరై నటరాజ విగ్రహం ముందు దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ నృత్య ప్రదర్శనతో చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నారు. ప్రత్యేకంగా పుష్ప సాంగ్ తో చేసిన డాన్స్ అందర్నీ అలరించింది. అదేవిధంగా జబర్దస్త్ నటుడు షేర్ ఖాన్, డ్రామా జూనియర్స్ కంటెస్టెంట్స్ అన్విక, ప్రణీత్, సుహానా లు తమ కామెడీ స్కిట్లతో కార్యక్రమాన్ని అధ్యంతం రక్తి కట్టించారు. ఈ సందర్భంగా మాస్టర్లు మాట్లాడుతూ... ఈ వేసవి శిబిరంలో శిక్షణ పొందిన చిన్నారులు అధ్యంతం ఎంతో ఆకట్టుకున్నారని చిట్టి చిట్టి పాదాలు చిందులేసే అడుగులతో, ముద్దులొలికే రూపాలతో నృత్య ప్రదర్శన చేయడం అభినందనీయమని కొనియాడారు. నిర్వాహకుడు అన్వర్ ఖాన్ మాట్లాడుతూ రాక్ డాన్స్ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు టీవీ కార్యక్రమాలలో సైతం రాణిస్తున్నారని, గత ఐదు సంవత్సరాలుగా డాన్స్ అకాడమీ నిర్వహిస్తున్నామన్నారు చిన్నారులకు ఎన్నో వైవిధ్యమైన నృత్య ప్రదర్శనలు నేర్పిస్తుండడం చాలా గొప్ప విషయం ముఖ్యంగా చిన్నారులు డాన్స్ చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ఎంతో దృఢంగా తయారవుతారు అన్నారు. రోజంతా టీవీలు ఫోన్లకు హత్తుకుపోయే ఈ రోజుల్లో డాన్స్ పిల్లలకు ఒక మంచి శారీరక శ్రమను అందిస్తుందని, మానసిక, భావోద్వేగా ప్రయోజనాలు కలుగుతాయని, శరీరాన్ని మాత్రమే కాకుండా మనసును కూడా ఉత్తేజపరుస్తుందన్నారు. అదేవిధంగా చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ... తమ పిల్లలు డాన్స్ లో ఉత్తమ ప్రదర్శన కనబరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. శిక్షణ పొందిన చిన్నారులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, చిన్నారుల తల్లి దండ్రులు, చిన్నారులు, నిర్వాహక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### చౌడాపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ ఉమేష్



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చౌడాపూర్ మండల స్పెషల్ ఆఫీసర్ ఉమేష్ అన్నారు.పరిగి నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మందిపాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో సొంత ఇంటి కల నెరవేరుతుంది అని అన్నారు. అలాగే మొదటి విడతలో ఇండ్లు రాని వారికి విడతల వారీగా ప్రతి ఒక్క పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల స్పెషల్ ఆఫీసర్ ఉపేందర్,మండల ఎంపీడీవో సోమలింగం.పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి కొకటం శివ శంకర్,రాజు ,కేశవులు, పుల్లప్ప సంటి యాదయ్య,యాదయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు గండీడ్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

### గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి



గండీడ్ మండలంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈరోజు మధ్యాహ్నం 3:00 గంటకు పెద్దవార్వాల్ గ్రామంలో సిసి రోడ్లు అంగన్వాడి భవనంప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ, ఐమాక్స్ లైట్ల ఏర్పాటు కోసం శంకుస్థాపన చేసిన అనంతరం రైతు వేదికలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 4:00 గంటలకు వెన్నచేడ్ గ్రామం నుండి జిన్నారం గ్రామం వరకు రోడ్డు నిర్మాణం, ఐమాక్స్ లైట్ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 4:30 గంటలకు కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం అనంతరం సాయంత్రం 5:00 గంటలకు మన్సూర్ పల్లి గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవం, సాయంత్రం 5:30గంటలకు గండీడ్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొననున్నారు కావున గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అధికారులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## విమాన ప్రమాదం లో మరణించడం చాలా బాధాకరం

### పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి




గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.నివాసాల మీద విమానం కూలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు,వైద్య విద్యార్థులు మరణించడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ, సంతాపాన్ని ప్రక టించిన కొప్పుల మహేష్ రెడ్డి. మరణించిన కుటుంబాలకు ఎక్స్ గ్రేసియా ప్రకటించి ఆర్థికంగా వారి కుటుంబన్నీ ఆదుకోవాలని కోరారు. వారి ఆప్తులను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## దాదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ



వికారాబాద్ జిల్లా దోమ మండలం దాదాపుర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ తో కలసి విద్యార్థిని విద్యార్థులకు బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్, గురు గౌడ్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైబ్రరీ సైన్స్ ల్యాబ్ లకు నూతన అదనపు తరగతి గదులను నిర్మించడానికి 33 లక్షల 50 వేల నిధుల తీర్మానాన్ని దోమ మహిళ సమఖ్యా అధ్యక్షురాలు ఈడిగి అనసూయ ప్రధానోపాధ్యాయులు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు గౌడ్ ,భాసన్న గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కిస్టమోని యాదయ్యా, ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బసిరెడ్డిపల్లి గ్రామంలో అమ్మ

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మాత్రలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలి

- సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 12 :** నిజామాబాద్ నగరంలోని సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం వై.రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని, ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున మురికి కాలువలు సరిగా లేని చోట వర్షపు నీరు ఆగి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైల్ ఏరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున అలాంటి ప్రాంతాలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమగు మాత్రలు ఉంచడంతోపాటు ప్రథమ చికిత్సకు అవసరమగు సిబ్బందిని గ్రామీణ ప్రాంతాల్లో నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.




సిపిఐగ్రామ,మండలమహాసభలు నిర్వహించడంతోపాటు ఎక్కడికక్కడ ప్రజా సమస్యలను అధికారుల వద్దకు తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించుకుందామని కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం చేయడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు వై ఓమయ్య, కే రాజన్న, ఏ రాజేశ్వర్, ఎం స్వరూప రాణి, నర్సింగరావు, రఘురాం, రంజిత్, సాయిలు పాల్గొన్నారు.

## అమ్మ మాట ఆంగన్వాడిబాట కార్యక్రమం





**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్12 :** మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండం రాజుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సీడిపివో ఎల్లమ్మ ఆధ్వర్యంలో చిన్నారులు ఆంగన్వాడి బడిలో చేరాలని వారికి స్వాగతం పలుకుతూ ర్యాలి నిర్వహించారు అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ముడేండ్లకు పై బడిన చిన్నారులందరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు,అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం తో పాటు ఆట పాటలతో కూడిన విద్య ను అందిస్తారని తెలిపారు,చిన్నారులకే కాకుండా గర్భిణీలు,బాలింతలకు,కూడా పౌష్టికాహారం అందిస్తామన్నారు,పిల్లల తల్లిదండ్రులు భాద్యతగా తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలత, టీచర్లు జ్యోతి, సంధ్యారాణి,సుమలత,అయాలు సంధ్య, అనిత, లచ్చుమ్మ, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు,సెక్రటరీ శ్రీకాంత్,గ్రామ మాజీ సర్పంచ్ లు, గునిగంటీ మోహన్,పట్ల గంగన్న, గ్రామ ప్రజలు చెక్కల శ్రీను,సుధాకర్ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు

## భారత త్రివిధ దళాల సేవలు మరవలేనివి

- సాయుధ దళాల పతాక నిధికి విద్యుత్ శాఖ మాజీ ఉద్యోగి విరాళం

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 12 :**
సాయుధ దళాల పతాక నిధికి
విద్యుత్ శాఖ ఉద్యోగి (రిటైర్డ్) కె. క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) లక్ష రూపాయల విరాళం అందజేశారు. దేశ రక్షణ కోసం తమ జీవితాలను త్యాగం చేస్తూ తమ భార్య పిల్లలను ఇంటి దగ్గరేవుంచి ఎక్కడో దేశ సరిహద్దులలో భారత దేశ రక్షణ కొరకు, భారత ప్రజల సుఖశాంతుల కొరకు పనిచేస్తున్న భారత త్రివిధ దళాల సేవలు మరవలేనివని అన్నారు. అందుకే వారి సంక్షేమానికి భారత దేశ పౌరునిగా చేయూతనందిస్తూ వారికి సంఘీభావం తెలుపుతూ సాయుధ దళాల పతాక నిధికి లక్ష రూపాయల ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారిడి. రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సత్కరించారు. కె.క్రిష్ణ మూర్తి శర్మ (పంతులు) ని స్ఫూర్తిగా తీసుకొని కామారెడ్డి,



నిజామాబాద్ జిల్లాల నుండి వ్యాపారస్తులు, ప్రజలు దేశ రక్షణలో విధులు నిర్వహిస్తున్న సైనికులకు, వారి కుటుంబాలకి స్వచ్ఛందంగా విరాళాలను అందించి ఆదుకోవాలని కోరారు. దేశ రక్షణ కొరకు చేసిన త్యాగాలకన్న మించిన త్యాగం మరి ఏది లేదని కొనియాడినారు. ఈ సన్మాన కార్యక్రమములో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి (పూ.అ.భ), డి.రమేష్, కార్యాలయ సిబ్బంది, బదాం గంగామోహన్, ఉమేర్ పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను బల్దియ కూల్చివేత





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 12 :** నిజామాబాద్ నగరం లో అక్రమ నిర్మాణాలను అధికారులు మూకుమ్మడిగా కూల్చివేశారు.
అర్సపల్లి శివారులో గల దర్మపురి హెల్స్ రోడ్డు ప్రక్కకు సర్వే నెంబర్ 240, 250, 261, సర్వే నంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమి. గతంలో ఇవే ప్రాంతంలో తెలంగాణ యునివర్సిటీ ఏర్పాటు కోసం సిద్ధం చేసారు. కాలక్రమేని ఈ భూములు అధికార పార్టీ నేతలకు బంగారు బాతుగా మారాయి. అధికారంలో ఎవరున్నా సరే ఈ ప్రాంతంలో భూముల అన్యాక్రాంతం చేయడం ఆనవాయితీ మారింది. మాజీ కార్పొరేటర్ అధికార పార్టీ అండ ఇదే కార్యానికి తెరలేపారు. దాదాపు ఎకరం కు పైగా భూమిని దీని విలువ బహిరంగ మార్కెట్ లో సుమారు కోటి రూపాయలు వుంటుంది. భూమిని చదును చేసి పాట్లుగా మార్చేసి అమ్మేసారు. ప్లాట్ లు కొనుగోలు చేసిన వారు ఇండ్లు ఇతర నిర్మాణాలు చేపట్టారు. . దీనిపై గత కొద్దీ రోజుల క్రితమే రెవెన్యూ అధికారులు వెళ్లి ఫీల్డ్ సర్వే చేసి కబ్జాను నిర్ధారించారు. ఆర్డీవో రాజేందర్ ఆదేశాల మేరకు ఉత్తర మండల తాసిల్దార్ విజయకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది, ఆరో టౌన్ సిబ్బంది.ఉదయం వెళ్లి మూడు సర్వేలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు జెసిపి సహాయంతో కూల్చివేశారు.

# హరిహరవీరమల్లు ఎఫెక్ట్స్ కోసం భారీగా ఖర్చు



హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్ తో పాటు- ఇతర దేశాల్లో -టె-క్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు- జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం హరిహర వీరమల్లులో మొత్తం 6000 వివిఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయట. అలాగే ప్రతీ షాట్ లో 10 లేయర్స్ ఉంటాయని, మొత్తం వర్క్ అంతా ఒకెత్తు అయితే ఒక్క క్లైమాక్స్ పోర్షన్ వివిఎఫ్ఎక్స్ వేరే లేవల్‌లో ఉంటుందట.దీనికోసమే మేకర్స్ ఏకంగా 25 కోట్లు వెచ్చించినట్టుగా తెలుస్తుంది. సినిమా అద్భుతంగా వచ్చేందుకు మేకర్స్ ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని ఆడియెన్స్ కి మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా సిద్ధం చేస్తున్నారట. జూన్ 12న రిలీజ్ కావల్సిన ఈ చిత్రం వాయిదా పడడంతో జులై 4న రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.. అయితే ఆ రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' విడుదల కానున్నట్లు- మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# బేబీబంప్‌తో లావణ్య త్రిపాఠి





మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు- సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీ-వల ఒక సినిమాతో రీఎంట్రీ- ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటు-న్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.

# మసూరీలో చిరంజీవి సందడి



అగ్ర నటుడు చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా వడివడిగా ముందుకు సాగుతోంది. బుధవారం మసూరీలో రెండో షెడ్యూల్ చిత్రీకరణ మొదలైంది. అందమైన హిల్ స్టేషన్‌లో చిరంజీవి, నయనతారతోపాటు ఇతర ప్రధాన తారాగణంపై పది రోజులపాటు కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. చిరంజీవి 157వ సినిమా ఇది. ఆయన సరసన నయనతార కథానాయికగా నటిస్తున్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్‌ఫాదర్' తర్వాత ఈ కలయికలో రూపొందుతున్న మూడో చిత్రమిది. సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు."90వ దశకంలో చిరంజీవిని, అప్పటి ఆయన కామెడీ టైమింగ్‌ని గుర్తు చేస్తూ రూపొందిస్తున్న చిత్రమిది. అభిమానులకు ఈ సినిమా మరింత ఆనందం పంచుతుంది. ప్రస్తుతం వినోదాత్మక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నామ"ని సినీ వర్గాలు తెలిపాయి. వచ్చే సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాకి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: సమీర్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైన్: ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.

# కార్తికేయుడిగా ఎన్టీఆర్?



పురాణాలతో ముడిపడిన కథలో అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ నటించనున్నారా? ఆయన తెరపై కార్తికేయుడిగా కనిపించనున్నారా? టాలీవుడ్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఈ ప్రశ్నలన్నింటికీ అవుననే సమాధానమే ఇస్తున్నాయి. నిర్మాత సూర్యదేవర నాగవంశీ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్న ఓ పోస్ట్ కూడా అందుకు బలం చేకూరుస్తోంది. అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ ఎప్పట్నుంచో పురాణాలతో ముడిపడిన ఓ కథని సిద్ధం చేస్తున్నారు. మొదట ఈ కథని అల్లు అర్జున్‌తో తీయాలనుకున్నారు. అయితే అల్లు అర్జున్ ఇతర ప్రాజెక్టులతో బిజీ అయిపోయారు. దాంతో ఇదే కథని ఎన్టీఆర్‌తో తీసేందుకు త్రివిక్రమ్ రంగం సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. ఎన్టీఆర్ ఇప్పటికే ఒప్పుకున్న సినిమాలు... త్రివిక్రమ్ చేతిలో ఉన్న సినిమా పూర్తయిన తర్వాత... ఆ ఇద్దరూ కలిసి ఈ సినిమా చేయనున్నట్టు తెలుస్తోంది. ఇందులో ఎన్టీఆర్ కార్తికేయుడిగా కనిపించనున్నట్టు సమాచారం. 'నాకు అత్యంత ఇష్టమైన అన్న... అత్యంత శక్తివంతమైన దేవుళ్లలో ఒకరిగా కనిపిస్తార'ంటూ కార్తికేయుడి పద్యాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు నిర్మాత నాగవంశీ. ఎన్టీఆర్ - త్రివిక్రమ్ కలయికలో సినిమాని ఉద్దేశించే ఆయన ఈ పోస్ట్‌ని పంచుకున్నట్టు సమాచారం. త్వరలోనే ఈ కలయిక అధికారికమయ్యే అవకాశాలున్నాయి.

### వార్ 2 డబ్బింగ్ మొదలు

'దేవర'తో ఘన విజయాన్ని అందుకున్న ఎన్టీఆర్... త్వరలోనే 'వార్ 2' సినిమాతో సందడి చేయనున్నారు. హృతిక్‌రోషన్‌తో కలిసి ఆయన నటించిన చిత్రమిది. ఈ ఏడాది ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా డబ్బింగ్ పనుల కోసం ఎన్టీఆర్ రంగంలోకి దిగారు.

# సూర్య సినిమా షురూ



తమిళ కథానాయకుడు సూర్య... తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి కలిసి ఓ సినిమా చేస్తున్నారు. మమితా బైజు కథానాయిక. రవీనాటాండన్, రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. సూర్య 46వ సినిమా ఇది. తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతోంది. విజయవంతమైన 'లక్కీభాస్కర్' తర్వాత వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ బుధవారం ప్రారంభమైంది. వేడుక మొదలు... అంటూ చిత్రబృందం ఓ ప్రత్యేకమైన పోస్టర్‌ని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకుంది. 'సార్', 'లక్కీభాస్కర్' చిత్రాల తరహాలోనే... వెంకీ అట్లూరి మరో గొప్ప కథని ప్రేక్షకులకు చెప్పబోతున్నారని సినీ వర్గాలు తెలిపాయి. 2026 వేసవిలో విడుదలే లక్ష్యంగా పట్టాలెక్కిన ఈ సినిమాకి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: నిమిశ్ రవి, కూర్పు: నవీన్

# గోపీచంద్ పుట్టినరోజు.. కొత్త మూవీ గ్లింప్స్ విడుదల




టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం ఓ విభిన్న కథతో రాబోతున్నాడు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో 33వ ప్రాజెక్ట్ కావడంతో దీనిని 'గోపీచంద్ 33'గా ట్యాగ్ చేస్తున్నారు. 'ఘాజీ' వంటి చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సంకల్ప్, ఇప్పుడు గోపిచంద్‌తో కలిసి ఈ స్పెషల్ కాన్సెప్ట్ ప్రాజెక్ట్‌ను అందిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్12న గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుండి ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ వీడియో అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. గ్లింప్స్‌లో గోపిచంద్ సరికొత్త గెటప్‌తో కనిపించడంతో పాటు- సినిమాలో సాంకేతికతకు ప్రాధాన్యతను హైలైట్ చేశారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఇంట్రస్టింగ్ గా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గోపీచంద్ లుక్ మొత్తం మార్చేశాడు. ఇక ఈ సినిమా ఒక స్పెషల్ మిషన్ నేపథ్యంతో సాగుతుందన్న టాక్ ఉంది. గోపిచంద్ ఇందులో ఓ కమాండో రోల్‌లో నటిస్తున్నారని సమాచారం. ఇంటర్నేషనల్ లెవెల్‌లో మిషన్స్, హై -టె-క్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఇందులో కీలకంగా ఉండబోతున్నాయి. సంకల్ప్ రెడ్డి ÷-టసైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మొత్తంగా చూస్తే ఈ మూవీ మొదటి గ్లింప్స్‌తోనే ప్రేక్షకులలో భారీ హైప్ క్రియేట్ చేసింది. గోపీచంద్ మరోసారి తన యాక్షన్ మేనరిజంతో థ్రిల్ కలిగించబోతున్నాడన్న నమ్మకాన్ని ఈ వీడియో కలిగించింది.

# బెంగాల్ ఫైల్స్ టీజర్ విడుదల

'ది కశ్మీర్ ఫైల్స్'తో 1990లలో జమ్మూ-కశ్మీర్‌లో చెలరేగిన తిరుగుబాటును కళ్లకు కట్టేలా చూపించిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఆయన రూపొందించిన తాజా చిత్రం 'ది బెంగాల్ ఫైల్స్'. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, దర్శన్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఒకవేళ మిమ్మల్ని కశ్మీర్ కనుక బాధపెట్టి ఉంటే.. బెంగాల్ మిమ్మల్ని వెంటాడుతుందని టీమ్ పేర్కొంది. బెంగాల్‌లో ప్రజలు ఎదుర్కొన్న నాటి సమస్యలను దర్శకుడు ఈ సినిమాతో వెండితెరపైకి తీసుకువచ్చినట్లు- అనిపిస్తోంది. టీజర్‌లోని సన్నివేశాలు, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకుల హృదయాలను కదిలించేలా ఉన్నాయి. సెప్టెంబర్ 5న ఈ సినిమా విడుదల కానుంది.





# సముద్రం సీన్ కోసం కష్టపడ్డాం ప్రమాదంపై హీరో నిఖిల్

మెగా హీరో రామ్ చరణ్ నిర్మాణంలో, హీరో నిఖిల్ సిద్దార్థ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. తాజాగా ఈ మూవీ చిత్రీకరణ సమయంలో ఓ అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ శంషాబాద్ సమీపంలో వేసిన భారీ సెట్‌లో బుదశారం రాత్రి జరిగింది. మూవీలో సముద్రపు సన్నివేశాల చిత్రీకరణ కొరకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోయింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు సెట్‌లోకి దూసుకువచ్చింది. ఈ ఘటనలో పలువురు సినిమా సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.. దీంతో వారిని వెంటనే హాస్పటల్‌కి పంపించారు. అయితే, తాజాగా ఈ సంఘటన పై హీరో నిఖిల్ స్పందించాడు.. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇవ్వాలనే ప్రయత్నంలో, కొన్నిసార్లు రిస్క్‌లు తప్పవు. అలాంటి ఓ క్లిష్టమైన షాట్ తీస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. కానీ మా టీమ్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దురదృష్టవశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను కోల్పోయాం. కానీ దేవుడి దయ వల్ల ఎవరూ గాయలు మాత్రమే అయ్యాయి అందరం క్షేమంగా ఉన్నాం' అని తెలిపారు నిఖిల్.